నాటిక:



# పెళ్లి మార్కెట్టు

## డా. కే. వి. అర్. నరసింహం

1 వ రంగం

(తెరలో) ఆడపిల్లా పుట్టింది. ఏదో పిల్లలే. తల్లీపిల్లా కులాసాగా ఉన్నారు కదా! అదే పదివేలు. (రెండు నిమిషాలు తరువాత) మగపిల్లవాడా! పంచిపెట్టవోయ్ పుత్రోత్సవం. ఇంకా చూస్తావేం.)

(తరువాత తెర ఎత్తాలి)

లాయరు ధనపతిరావుగారి ఆఫీసు ఒ.... ఒకప్రక్క రెండుకుర్చీలు, ఒకటేబిలు, రెండవ ప్రక్క ఒకబెంచీ ఉంటాయి. టేబిలుమీద రెండు మూడు పెద్దపుస్తకాలు? రెండు మూడు వార్తా పత్రికలు పడి ఉంటాయి. టేబిలుకి కొంచెందూరంలోనే ఒకవాలుకుర్చీ ఉంటుంది. ధనపతిరావు ఒడ్డూ పొడుగూగల మనిషి. కొంచెం తల నెరిసింది. గడ్డమూ మీసం చక్కగా క్షౌరం చేసుకొని ఉంటాడు. సన్నని ఖద్దరు లాల్చీ, ఖద్దరు పంచా కట్టుకుంటాడు. కళ్లకి సులోచనాలు, చేతికి రిష్టువాచీ ఉంటాయి. Easy chair లో కూర్చుని న్యూసు పేపరు చూసుకుంటూ ఉంటాడు. అతనికి కొంచెందూరంలో ఒక ఖర్జూరపు చాప మీదనున్న డస్కుపెట్టె ముందర గుమాస్తా కూర్చొని, ఏవో కాగితాలు వ్రాసుకుంటూ ఉంటాడు.

ధనపతిరావు :- (న్యూసుపేపరు టేబిలు మీద పెట్టి సులోచనాలుతీసి) ఏమోయి, బాలాజీ! మన రత్నాలింకా రాలేదే?

బాలాజీ :- ఏమో! ఈవాళ దావా కాయిదా కూడాను. ఈపాటికి రావలసిందే. (ప్రక్కకిచూసి) అదుగో; మాటలోనే వచ్చేరు.

రత్నాలు ప్రవేశం. పొట్టీకాక, పొడుగూ గాక సామాన్యంగా ఉంటాడు. ఒక ముదుక ఖద్దరు ధోవతి కట్టి, ఖద్దరు లాల్చీ తొడుక్కుంటాడు. గడ్డం మీసం కొంచెం పెరిగుంటాయి.

రత్నాలు :- నమస్కారం, ప్లీడరు గారూ.

ధనపతి :- ఇదేవుటోయి, ఇదెప్పణ్ణుంచి? -ఈ వంక నమస్కారాలు!

రత్నాలు:- అబ్బే ఇదేమి క్రొత్తగాదు. మనం ఎంత చిన్ననాటి స్నేహితులమైనా, మీరు చదువుకున్నవారు, ప్లీడరుగారు; అన్నిటికంటే ముఖ్యం పట్నవాసస్థులు! నేనేదో పల్లెటూరివాణ్ణి; నాకేంచదువా, సంధ్యా; కాబట్టి నావంటి మూర్ఖుడు నమస్కరించడం. తమవంటి విద్యావంతులు పరిగ్రహించడం ధర్మమే.

ధనపతి :- రత్నాలు- వంకమాటలు, డొంకతిరుగుళ్లు మానేసి మామూలుగా మాటాడు.

రత్నాలు :- ఊఁ కానీయండి

ధనపతి :- అదుగో, ఆ గౌరవించడమే వొద్దంటాను. నీమధ్యా నామధ్య ఈ అండీ లేవిటి? Nonsense.

రత్నాలు :- సరే. అండీలు దించేద్దాం.

ధనపతిరావు :- మనవేపు వర్షాలెలాగున్నాయోయ్? ఈ యేడేనా పంటలు బాగుంటాయా?

రత్నాలు :- ఆ! ఏం బాగో. ఇప్పటికి భూమ్మీద టక్కని చినుకులేదు. పాపం రైతులందరు ఆకుమళ్లు దున్నుకొని, విత్తనాలు చేలల్లో పోసుకొని, ఆకాశంవేపు చూస్తూ కన్నీళ్లు కారుస్తున్నారు.

ధనపతి :- భయంలేదులే. మృగశిరా ప్రవేశంకాగానే భూమి చల్లబడుతుంది.

రత్నా :- ఏదో భగవత్కటాక్షం! ఈ యేడుకూడా పంటలు లేకపోతే మాలాంటి వాళ్లం అడుక్కొని తినాల్సిందే.

ధనపతి :- అడుక్కుంటే మాత్రం ఈ లేమను రోజుల్లో ముష్టివడు వేస్తార్లే.

రత్నా : ఏదో, నీలాంటి ధర్మదాతలు.

ధనపతి :-ఆ నేనో ధర్మదాతని. నువ్వో ధర్మయాచకుడివి! ఈ మాటలకేం లే! పదేళ్లు పంటలు పోయినా నీ కొట్లో ధాన్యం తరగవు.

రత్నాలు :- నాకొట్లో ధాన్యం తరగవు, నీ యినప్పెట్టెలో నోట్లకట్టలు తరగవు, నీ చెక్కు బుక్కులు చిరగవు. నువ్వు పట్టిన తనఖా బంగారాలు తిరగవు.

ధనపతి :- ఏవిటోయి, కవిత్వం చెప్తున్నావు? నేను నువ్వనుకొన్నంత ధనవంతుణ్ణి కాను. ఏమో ప్లీడరీ వృత్తిలో నాలుగు రాళ్లు సంపాదించుకొని గౌరవంగా మాత్రం కాలక్షేపం చేస్తున్నాను.

రత్నాలు :- అలాగా? అందుకేనా నీకొడుక్కి పదివేలు కట్నమడిగింది?

ధనపతి:- అదేమిటోయి; దానికీ, దీనికీ సంబంధమేమిటి? వాడు M. B. పాసయి House surgeon న్నాడు. వాడికాపాటి కట్నమివ్వరూ? సంబంధాల మీద సంబంధాలొస్తున్నాయి. ఏది చేద్దామా అని ఆలోచన.

రత్నాలు :- సర్కారు పాటెంత?

ధనపతి : (నిర్ఘాంతపోయి) ఏమిటోయి, నీ వేళాకోళాలు? నీ ధోరణి నాటికీ నేటికీ ఒకలాగే ఉందే.

రత్నా :- మొక్కయి వంగకపోతే మానయి వంగుతుందా అని సామెత. ఏమో

పల్లెటూరువాణ్ణి. చిన్నప్పుడు లేని నాజూకుతనం ఇంక మరి నాకొచ్చే దేవిల్లేః ? కాని నా ప్రశ్నకి సమాధానం ?

ధనపతి :- ఇదేంపాట పాడ్డానికి వేలా ముటోయి ?

రత్నాలు:- వేలం కాకపోతే మరేమిటి? ఒకరు పదివేలు, మరొకరు పదకొండు, మరొకరు పంద్రెండు! ఇదేగా వేలం పద్ధతి ? నాకు తెలియదులే.

ధనపతి:- అవుతే నువ్విప్పుడనే దేమిటి? నాకొడుక్కి కట్నం పుచ్చుకో కూడదంటావా ?

రత్నాలు :- అబ్బే, అంతమాట నానోటంటవస్తుందా ? ఒస్తే నువ్వింటావా ?

ధనపతి :- (విసుగుతో) నేను వినకపోడమేమిటోయి ? ఇప్పుడు కట్నాలు పుచ్చుకోనివాడెవడో చెప్పు.

రత్నా :- అబ్బే పుచ్చుకోని వాడెవడున్నాడు, నాలాంటి దరిద్రుడు తప్ప ? అందులోను చదువుకున్న వారాయె. డిగ్రీలతో పాటు కట్నాలు పెరగాలి.

ధనపతి : పెరగడం సహజమేగా ? మరి ఆచదువుకైన మదుపో ?

రత్నాలు :- అవును. సమయాను కూల ముగరేట్లు హెచ్చింప బడును-కాని ఎంత మదుపెట్టినా, రూపాయికి రూపాయి లాభం చూసుకున్నా అదో మాదిరి- కాని రూపాయికి నాలుగు రూపాయిలా లాభం ?

ధనపతి : - ఇదేం బ్లాకుమార్కెట్టనుకున్నావేమిటోయి, లాభాలు లాభాలంటున్నావు ?

రత్నాలు :- అబ్బే. కంట్రోలు సరుకవుతేగా బ్లాకుమార్కెట్టుకి ? ఇది పబ్లికు మార్కెట్టే.

ధనపతి :- ఏవిటో నీమాట లెప్పుడూ యిలాగే ఉంటాయి. దానికేంగాని- రత్నాలు, అవధాన్లుగార్నెరుగుదువోయ్ ? విజయనగరం,

రత్నాలు :- ఆ, ఎరుగుదును. ఏమిటి కథ ?

ధనపతి :- వారబ్బాయి ఒకడున్నాడట కదూ ?

రత్నా :- ఊ ఉన్నాడు.

ధనపతి :- ఇప్పుడు B. Sc. చదువుతున్నాట్ట.

రత్నాలు :- అవును. అయితే ?

ధనపతి :- (విసుగుతో) అయితే, గియితే ఏవిటోయి ? ఇంకా నామాటలో అంతరార్థం గ్రహించలేవు.

రత్నా :- అంత అంతరార్థంతో నువ్వు మాటాడితే అర్థం చేసుకొనే బ్రహ్మాదెవరు ? అలా గాకుంటే నేనూ ఒక బల్లకట్టే ఉందును.

ధనపతి :- నువ్వే బల్లకడితే మా అందరికీ యింక తువరమే ! (నవ్వును)

రత్నాలు :- ఓహోహో ! ఆపాటి లేకపోతే నాతలమీద ఒక్క వెంట్రుకేనా మీ దుండనిస్తారూ ? (ఇద్దరూ నవ్వుకుందురు)

ధనపతి : ఈ మాటలకేం గాని, మా అమ్మాయి కొక వరుడు కావాలి.

రత్నాలు :- అమ్మయ్య ! ఈ మాట మొదటే చెబితే ! అసావాదితోయ్ బ్రహ్మ అని ముప్పతిప్పలూ పెట్టేవు. సరే. కట్నమే పాటిస్తావు ?

ధనపతి :- ఆ ! నే నేమి టివ్వగలనోయ్. సామాన్య సంసారిని ? నీకు తెలియందేవుంది గనక. ప్లీడరీవల్ల ఒచ్చేది భూతాదులకై పోతుంది. పైగా పిల్లల చదువాయె. మరి భూములూ పంటా నీకు తెలియని భాగోతం కాదుగా.

రత్నాలు :- అలాగా ? అవుతే నువ్వది ఒదులుకో. వాళ్ల సర్కారు పాట అయిదు వేలు.

ధనపతి :- అదేవుటోయి ? అవుధాన్లు చాల Advanced Views ఉన్నవాడని విన్నానూ,

రత్నాలు :- Advaned Views కలవాడే ముఖ్యంగా తన డబ్బుకి Capitalist ఒకళ్లడబ్బుకి Communist,

ధనపతి :- ఇవేనా Advanced views ?

రత్నాలు :- కాకేం ? తాను Advance అవడానికి, ఒకరికి Advance ఇవ్వడానికి పనికొచ్చే views, ఎడ్వాన్సు న్యూసు కాకపోతే ఇంకేవి ?

దన :- సెబాష్, బాగా చెప్పేవు. ఏదో వాడి views మాట మనకెందుకు గాని, ఎలాగో అసంబంధం కుదిర్చిపెడుదూ, నీ పుణ్యంవుంటుంది !

రత్నాలు :- నాపుణ్యంవున్నా, లేకపోయినా వాడి కివ్వవలసిన కట్నం మాత్రం ఉండితీరాలి. మొదట దాని సంగతాలోచించు.

ధన :- దానికేం లే ఆలోచించే ఉన్నాను. చూడు, రత్నాలు ! నువ్వేదో పూర్వకాలపు కబుర్లు చెబుతావుగాని. నాకొడుక్కా పాటి కట్నం పుచ్చుకోకపోతే, మరి యీ బడ్జెట్ ఎలా మీటవడం చెప్పు.

రత్నాలు :- శేష్ ! ఈ కిట్టుబడిబాగుంది. ఉప్పులో నష్టానికి, పప్పులో లాభానికి, సరికిసరి, బరికిబరి. కాని, నువ్వు దిక్కుమాలిన ఈ ప్లీడరు పని ప్రారంభించేవుగాని, లేకపోతే కోమటి గుమాస్తాగా బాగా shine అయి ఉందువు.

ధన :- ఏవిటోయి, నీ అవకతవక మాటలు, ఇంకా నే న్నయమే. ముక్కుపచ్చలారని ఆడపిల్లల్ని ముసిలి పీనుగుకంట గట్టి డబ్బు చేసుకునే వాళ్లున్నారు. తెలుసా ?

రత్నాలు :- తెలుసు, మహాప్రభో తెలుసు. కాని నావంటి నిర్భాగ్యులకి తెలిసినా, తెలియక పోయినా ఒకటే ప్రయోజనం. ఎప్పుడైతే ఆ అమ్మబడే వాళ్లకి తామూ ఇంగితజ్ఞానం ఉన్న మనుష్యులమే అని, సంతలో వేలం పాడడానికి పశువులంకామని తెలుస్తుందో అప్పుడీ నాటకాలన్నీ కట్టిపోతాయి. అంతవరకు నేను కాదుకదా నన్ను పుట్టించిన దేవుడొచ్చినా యీ దౌర్జన్యాలు కట్టవు.

ధన .- అదేమిటోయ్ ! వాళ్ళంతా యింగితజ్ఞానం లేనిపశువు లంటావా ? పెద్ద చదువు చదువుకున్న వాళ్లు.

రత్నా :- చదువులు : నా మోహం చగువులు. ఎందుకండీ యీ చదువులు అత్మబలం లేదు,మానసికబలం లేదు. తుదకు దేహబలంకూడా లేదు. నైతికబల వాదానికే,మనకే చాలా దూరం. ఇంకా యీ విద్య ఎందుకు ? పొట్టపోషించు కోడానికి ? ఆపాటిదాని కింతేసి చదువు లెందుకు ? కిరాణాకొట్టు పెట్టకోరాదు. రోజుకి కనీసం పదిరూపాయిలు లాభం ఉంటుంది.

ధన :- బాగుందోయి, ఇంత చదువూ చదివి కిరాణాకొట్టు పెట్టమంటావు. దమ్మిడీ దగ్గర్నుంచి అబద్ధాలాడుకుంటూను.

రత్నాలు :- కోంప ముంచక ద ప్లీడర్లు గారూ ! మరి-తమరు-చేసేపనో-

ధన :- (రత్నాలుబుజం తడుతూ) గట్టివాడివోయ్. సరే ఈ వాదనకేంలే. ఈ ప్రపంచకాన్ని నువ్వూ, నేనూ బాగుచేస్తామేమిటి. కాని నామాట మరిచిపోకు. మా అబ్బాయిని సిరిపురం పంపించేను. అక్కడో చిన్న బంజరుంది. అది అమ్మకం చేసి డబ్బు పట్రమ్మని. కాబట్టి పాటంలో నువ్వూ కొంచెం నిలబడు. ఏదో ఈ పిల్ల పెళ్ళయిపోతే నేనూ చేతులు దులుపుకోవచ్చు.

రత్నాలు :- సరేకాని మీ అమ్మాయి ఏమైనా చదువుకుందా ?

ధనపతి.- (సగర్వంగా) ఓ, అందుకులోటేమిటి. ఇంటరు చదువుతూఉంది.

డాక్టరు :- ఓహోహో. తపస్సంటే మా డాక్టర్లదే తపస్సు. మీ పురోహితుల్లాటి కొంగజపమే.

సుబ్బమ్మ :- అంతేలెండి. వీళ్ల తపస్సులు మండిపోను. కొంగబపం చెయ్యగానే పుణ్యా మొచ్చేస్తుందీ. కండలారా కనుక్కున్న పిల్లల్ని ముసిలిముండాపీనుగుల కంటగడితే పాపం లేమా.

వెంకన్న :- (కోపంతో) ఏవిటే ఆ వాగుడు. పిన్నా పెద్దా.

సుబ్బమ్మ :- పిన్నా, పెద్దా కొబట్టే చెప్పడం. నిజం చెబుతాను వినండి డాక్టరుగారూ! మా అమ్మాయికి ఏ గుండె జబ్బు లేదు. వారంరోజుల క్రిం దటి వరకూ చక్కగా బడికెళ్లి చదువుకువచ్చేది. ఈ మధ్య వాళ్ల నాయన, ఓ ముసిలి పెళ్లి కొడుకుని తీసుకొచ్చి వాడికి అమ్మాయి నిచ్చి పెళ్లిచేస్తా నన్నారు. అంతలో మా అమ్మాయి బెంగపెట్టుకుని, నిద్రాహారాలు మానేసి, తుదకిలా అయింది.

డాక్టరు :- I See. ఇదా సంగతి. సరే. ఈ జబ్బుకి నాదగ్గర అమోఘమైన మందులున్నాయి. ఒక్క ఇంజక్షనుతో, ఇదంతా బాగు చెయ్యగలను. కాని—

సుబ్బమ్మ :- అదేదో యిచ్చి పెడుదురు బాబూ, ఆలోచన కిది సమయం కాదు.

డాక్టరు :- అహఁ. అది కాదు; ఇంజక్షనులు మూడు రకాలున్నాయి. No One ఇంజక్షన్, No Two ఇంజక్షన్, No Three ఇంటరేజక్షన్. వీట్లో ఏ దిద్దామా అని ఆలోచన.

వెంకన్న :- ఆ ఇంటరేజక్షన్నే యిప్పెద్దురూ.

సుబ్బ :- ఆ మూడూ యిస్తేనో.

డాక్టరు :- అవునమ్మా! ఆ మూడూ యిస్తే మరీ మంచిది. కాని డబ్బు....

సుబ్బ :- వెధవ డబ్బు; నాపిల్ల బాగుంటే నాకదే పదివేలు.

డాక్టరు :- వేలంటే జ్ఞాపకం ఒచ్చింది. అవధాన్లుగారూ బేరం ఎంతకు కుదిరింది.

వెంకన్న :- ఆఁ ఏం బేరం లెండి. ఏదో అయిదు వేలు; పిల్లపేర ఓ పదెకరాల పొలం రాస్తాడు. మంచి మాగాణియే లెండి.

డాక్టరు :- మంచి గడుసువాడివే. దాదాపు పాతిక ముప్పై వేలాస్తి కనీసపక్షం చూసినా.

వెంకన్న :- మన జన్మలో ముప్పై వేలార్జించగలమండీ, ఆడవాళ్లేదో అరుచుకుంటారు. అంతమాత్రాన్ని ఇటువంటి లాభసాటి బేరం ఒదులుకో గలమా?

డాక్టరు :- Yes; I concur నే నొప్పుకున్నాను. ఓలాగు చూస్తే ఆడపిల్లల్ని కనుక్కోడం బాగానే కనిపిస్తూ ఉంది. Ready cash, చెక్కు మార్చుకున్నట్టుగా.

సుబ్బ :- అదేవిటండీ డాక్టరుగారూ? మీరూ అలాగే అంటారూ? మా బంగారు తల్లిని ఆ ముసలి పీనుక్కిలా గివ్వడమండీ?

డాక్టరు :- There you are. మీరక్కడున్నారు. అసలు బంగారు తల్లుల్ని ముసలాళ్లకిచ్చే పెళ్లిచేయాలి. ముసలివాళ్లకి తెలిసినట్టుగా బంగారం విలువ పడుచువాళ్లకి తెలుస్తుందా? అసలింత రాద్ధాంతం దేనికి? మూడురోజులు నాట్రీటుమెంటులో ఉంచేరంటే ముసలాళ్లని పడుచువాళ్లని చేస్తాను.

వెంకన్న :- అద్దదీమాట; మొన్నను మా ప్లీడరుగారి కొడుకుని యీ విషయమే అడిగేను. వాళ్ళ మొహం యీ ఇంగ్లీషు డాక్టర్లకేం తెలియదులెండి. అబ్బాయీ! ముసలివాళ్లు పడుచువాళ్లవడానికే దైనా మందు, ఘుట్టిదుండా అంటే, నవ్వేసూరుకున్నాడు. వాళ్ల మొహం, ఈ ఇంగ్లీషు...

డాక్టరు :- ఇంగ్లీషు డాక్టర్లనకండి; నేనూ ఇంగ్లీషు డాక్టర్నే. ఈ M. B గాళ్ళతే మీరాదని నావాదన. ఆయనా, M B ఏనా?

వెంకన్న :- అవునండీ మొన్ననే డాక్టరు పరీక్ష పేసయాట్ట.

సుబ్బ :- ఆ అబ్బాయి చాలా తెలివైనవాడండీ. అన్ని పరీక్షలు ఫస్టుగా పేసయాట్ట. ఇప్పుడు ఇంకా పెద్ద చదువు చదువుతాట్ట. పెద్దాసుపత్రిలో పనికూడా అవుతుందట. వాళ్ల తాతగారి ఊరు ఈ ఊరే కదండీ. సాలూరవారు. చిన్నప్పుడు ఈ ఊళ్లోనే చదువుకునేవాడు. మా పిల్లా ఆ అబ్బాయీ ఆడుకుంటూ ఉంటే చిలకా గోరెంకల్లా ముచ్చటగా ఉండేది. చాలా తెలివిగల కుర్రవాడు లెండి.

డాక్టరు :- ప్రద్యోతమటండీ! ఎవరో అనుకున్నాను సరిసరి. కాని యీ M. B లకి సూక్ష్మబుద్ధుండదండి. ఎన్ని పరీక్షలు పేసైతేనేం మాబావ మాబావే అన్నాట్ట. ఏదీ ఒక్కటే ఒక్క మందుతో, నూరుజబ్బులు కుదురుస్తా న్నేను. వాళ్లని కుదర్చమనండి?

వెంక :- ఆ మందేదో చెబుదురూ, కొనుక్కొని ఇంట్లో దాచుకుంటాను.

డాక్టరు :- మందుపేరు తెలుస్తే సరా; ప్రయోగమో. అది తిన్నవాళ్లు అజరామరులౌతారని మా Scientific చెబుతూంది. అజరా అనేది ఒక దీర్ఘజబ్బు. అది పోయి మరలాగ పనిచేస్తారని దానర్థం.

వెంకయ్య :- మా దేవతలు కూడా అజరామరులే అంటారండీ?

డాక్టరు :- ఏడిసేరు? అవుతే వాళ్లు ఈ Scientific ఎరుగుదురన్న మాట. ఏమైనా మీ దేవతలు గడుసుకుంకల్లెండి. మంచి మందులన్నీ మొదట వాళ్లే తినేసేరు.

వెంకయ్య :- ఏమైనా ఆ మందుపేరు చెప్పేరుకారు?

డాక్టరు :- (చిరునవ్వుతో) మీరు సామాన్యంగా ఒదలరండోయ్. సరే; సావధానంగా వినండి, మరిచిపోగలరు. (సగర్వంగా) దానిపేరు సి-బ-జాల్ (దీర్ఘం తీయును) చూసేరూ! ఇప్పటి డాక్టర్లకి మందుల పేర్లు కూడా రావు. ఇంగ్లీషులో 'ఏక్వా మెడికా' అని ఓ పెద్ద పుస్తకం ఉంది. మన మహాభారతానికి పదింతలుంటుంది. అది రావణాసురుడు రాసి, మన రాముడిమీద కోపంకొద్దీ, ఇంగ్లీషువాళ్లకిచ్చి చచ్చిపోయాట్ట. దాల్లో Liquid Parafinum అని ఓ మందుంది. అదిగాని మీరు రెండుపూటలు సేవిస్తే, మీరు మళ్లీ పదహారేళ్ళ బాలాకుమారుడైపోతారు.

వెంకన్న (చేటంత ముఖంతో) :- ఏదో ఆమందు సంపాదించిపెడుదురూ! ఎంత డబ్బైనా ఇచ్చుకుంటాను. ఆ మందు ఆడవాళ్లకి కూడా......

సుబ్బ :- చాల్లెండి, ఏ శైగసనా; బుద్ధిదిగసనా? ఏమండీ డాక్టరుగారూ! ఎందుకీ అధిక ప్రసంగం. గంటసేపయింది పిల్ల తెలివి తప్పి పడిఉంటే, మందివ్వడం మానేసి, కాటికాళ్లు చాచుకూర్చున్న మాకెందుకండీ యవ్వనానికి మందులు. (కోపంతో) చచ్చే కాలం ఒచ్చినా మనకి తీర్లేదు వాంఛలు. ముక్కుపచ్చలారని పిల్ల, ఆ మూడుకాళ్ల ముసిలిపీనుగు నెలా పెళ్లాడుతుందను కున్నారో?

డాక్టరు :- ఉండండమ్మా. తొందరపడితే ఎలా? ఒక్క ఇంజక్షనిచ్చేనంటే ఆ అమ్మాయి లేవగానే ముసలివాళ్లని తప్ప పడుచువాళ్ళని పెళ్లే ఆడనన్నుంది. చూసేరమ్మా! నా Experience మీకు తెలియక అలా చులకనమాటనేసేరు. నేను పూర్వకాలంలో Third form ఫేలయేను. తరవాత Training కెళ్లి, అదీ Fail అయాను. అసలు నేను ఫేలయిన పరీక్షలు వందున్నాయి లెండి. వాటి మాటకేం? ఆఖరికి కాంపౌండర్ గిరీ. అదీ దొంగదగ్గర. నా యింగ్లీషంతా దొర్లింగ్లీషే.

ఈ పరీక్షలైతే ఆనర్సులో Join చేస్తాను.

రత్నాలు: (తలగోక్కుంటూ) ఊంపేరే.

ధనపతి :- (నిర్ఘాంతపోయి) అదేమిటది, అలా గంటూన్నావు.

రత్నాలు :- అలాగే అనవల్సొచ్చింది. ఇప్పటి యువకుల్లో అదో విపరీతబుద్ధి, తన భార్య చదువుకున్నదీ అయిఉండాలి, చదువురాంది అయిఉండాలి.

ధనపతి :- (ఆశ్చర్యంగా) అదెలా గోయ్. నీమాట లెప్పుడూ విపరీతంగానే ఉంటాయి

రత్నాలు :-అవుతే విను, విడమఱచి చెబుతాను. చదువురానిదాన్ని పెళ్లాడితే Uneducated brute ని పెళ్లాడే వని అందరూ వెక్కిస్తారని ఒక భయం. పోనీ చదువుకున్నదాన్ని పెళ్లాడదామా అంటే అది తనమీదకే ఎదురుతిరుగుతుందేమో అని అదొక భయం. ఇంకా మరో విశేషం. తనభార్య, పెళ్ళయేవరకు చదువుకున్నదయిఉండాలి. పెళ్లయింతరువాత చదువురాందయిఉండాలి. నలుగురిలోను చదువుఒచ్చిందయి ఉండాలి. ఒంటరిగా చదువురాందయిఉండాలి. సంతోషంగా హుషారుగా తనున్నప్పుడు చదువొచ్చిందయి ఉండాలి. కోపంగా, చిరాగ్గా తనున్నప్పుడు చదువు రాందయిఉండాలి. ఇంతెందుకు, తనకి కావలసినప్పుడు చదువొచ్చింది, అక్కర్లేనప్పుడు చదువురాంది అయిఉండాలి.

ధనపతి : (నిర్ఘాంతపోయి) ఇవి హిరణ్యాక్షువరాల్లా గున్నాయే.

వకుళ ప్రవేశం. వేషం అంతా ఇప్పటికాలేజీలో చదువుకుంటున్న విద్యార్థినుల వేషం లాగుండాలి.

వకుళ :- నాన్నగారూ! అమ్మ భోజనానికి లెమ్మంటూ ఉంది.

ధనపతి :- ఇదేనోయి మా ఆఖరమ్మాయి. లే భోంచేద్దాం.

రత్నాలు :- అందుకేగా నిన్ను ప్లీడరుగా పెట్టేంది. నే నిచ్చే ఫీజుకి, తినే తిండికి సరిపోతుంది.

ధనపతి :-నీ యెగతాళిమాటలు కట్టిపెట్టి భోంచేద్దాంలే. నేను ప్రొద్దుటే స్నానం చేసేస్తాను. నువ్వూ స్నానం చేసినట్టే ఉన్నావు

రత్నాలు :- మరేవీ అభ్యంతరాల్లేవు.

(అందరూ నిష్క్రమిస్తారు. తెర)

## 2 వ రంగం

స్థలం సిరిపురంలో ఓ, యిల్లు. ప్రవేశం సుబ్బమ్మ; నలభైయ్యోపడిలో ఉన్న మనిషి. అడ్డకచ్చ. పసుపురాసుకున్న ముఖం మీద కానీఅంత కుంకంబొట్టు. మెళ్లో నల్లపూసల కుత్తిగంటూ; మంగళసూత్రం.

సుబ్బమ్మ :- (తొందరగా గుండె బాదుకుంటూ) అయ్యో! అయ్యో! రండగ్రోయ్; రండర్రోయ్, నాపిల్ల నాపిల్ల.

వెంకన్న తొందరగా ప్రవేశించును. 60 ఏళ్లు పైనుంటుంది యీడు. కాని కాయ శరీరం. పడ్డింజలు మడిచి కట్టిన పంచె. పైని ఉత్తరీయం; మెళ్ళో రుద్రాక్షలు; విభూతి పెండికట్లూ. చంకని పంచాంగం;

వెంకన్న :- (కంగారుగా) ఏవే ఏవే ఎందుకలా అరుస్తున్నావ్. ఏం నీకొంప మునిగింది?

సుబ్బమ్మ:- కొంప మునగడ మేమిటి నీమొహం నామొహం; పిల్ల ఒక్కగాని ఒక్కపిల్ల తెలివితప్పి పడిపోతే.

వెంకన్న :- (మరీ కంగారుగా) ఆ ఏమిటన్నావు. తెలివి తప్పి పడిపోయింది. పద పద. ఆఁ ఆఁ ఉండు ఉండు. కొంచెం చన్నీళ్లు పట్రా. (సుబ్బమ్మ నిష్క్రమణం) ఒరే సోమాయ్. సోమాయ్.

సో :- సిత్తం బాబయ్యా.

వెంక :- ఒరే నువ్వేగంగా పోయి డాక్టరుగార్ని పిలుచుకురా, పిల్ల తెలివి తప్పిపడిపోయింది. పదా త్వరగా.

సోమా :- సిత్తం (పరుగెత్తును).

వెంకన్న :- డాక్టరొచ్చేలోపల కొంచెం చన్నీళ్లు మొహంమీద జల్లుతే నయంగా ఉంటుందనుకుంటాను. (నిష్క్రమించును.) తెర తెర ఎత్తగానే, క్రిందపడి ఉన్న శాంతమ్మ, ఆమెతల ఒడిలో పెట్టుకొని ఉన్న సుబ్బమ్మ, ప్రక్కని తండ్రి వెంకన్న కనపడతారు. వెంకన్న తడిగుడ్డ నుదటిమీద వేస్తూ ఉంటాడు. డాక్టరు ప్రవేశం. కాకీనిక్కరు. కాకీ హాఫారమే షర్టు. మేజోడు లేని జోడు. ఆయన్ని చూడగానే వెంకన్న లేచి నిలుచుని నమస్కారం చేస్తాడు.

వెంకన్న :- (దిక్కుమొగంతో) నమస్కారం డాక్టరుగారూ! దయచెయ్యండి. (ఒక కుక్కినులకమంచం చూపెడతాడు)

డాక్టరు :- (దానిమీద కూర్చొని) బోధపడింది. I understood the whole Case. నాకీ జబ్బులక్షణమంతా తెలిసిపోయింది. చూసేరూ! వెంకన్నగారూ! ఈకాలం కలికాలం. కాబట్టి పాపం పండిపోయింది.

వెంకన్న :- అంతేనండీ. పాడుముండా కాలం ఒచ్చిందీ. మాలా మాదిగా అంతా ఒకచేటైట. మావ్యాసులవారు ఆమాటే చెప్పేరు.

డాక్టరు:- చెప్పేరు కద. ఆ మాటే నేనూ చెబుతున్నాను. ఈ పాడుకాలంలో ఒక ఘోరమైన, మహా ఘోరమైన జబ్బు బయల్దేరింది. అది ప్రజల్ని పీల్చి పిప్పి చేస్తున్నది. దాని Heart Weakness అంటారు మా డాక్టర్లు. దాన్ని మొదట కనిపెట్టి దాని దుంపతెంపి, పాతాః పాతాళాని కణిచేసినఘాణ్ణి నేను. ఈ M. B. B. S C కేం తెలుసునండీ డాక్టరుగిరీ.

సుబ్బమ్మ:- ఏదో బాబూ! తమ దయుండాలి. మొన్న మా పక్కింటాయనికి కడుపు నొప్పొచ్చి నుల్చుకుపోతూ ఉంటే, ఒక్క మోతాదుతో బాగుచేశారు కారూ?

డాక్టరు : (చేటంత మొగంతో):- చూసేరా అమ్మా! మందు పడితే గుణం అలా ఉండాలి. కాని ఆయన మరో పది రోజులపాటు మందు పుచ్చుకోవాల్లెండి. సరే దానికేం. ఈ హార్టుడిసీజు అన్న జబ్బుందే ఇది చాలా Dangerous, అంటే చాలా ప్రమాదకరం. Sudden గా మనిషి మంచినీ ళ్లడుక్కుండా చచ్చిపోవచ్చు.

సుబ్బమ్మ:- అయ్యో.

డాక్టరు :- మరేం భయంలేదులెండి నేనున్నానుగా. ఈజబ్బుని ఇంగ్లీషులో, Dangerous Trecherous Pernicious Anemia అంటారు.

వెంకన్న :-అబ్బా! ఎంత పేరండీ. మన తెలుగుజబ్బులకి వేటికి అంతేసి పేర్లు లేవు.

డాక్టరు :- పెధవజబ్బులు. తెలుగు జబ్బు లౌకజబ్బులు. తెలుగుమందు లౌకమందులు. అసలు మా డాక్టర్లు, ఇంగ్లాండు, అమెరికా, జెకోస్లోవేకియా, కొరియా, మరియా, మనుసారియా, మొదలైన దేశాల్లో ఘోరతపస్సు చేసి, ఈ జబ్బుల్ని ఈమందుల్ని కనిపెట్టేరు.

వెంకన్న :- (ఆశ్చర్యంగా) డాక్టర్లు తపస్సు కూడా చేస్తారండీ?


## కుష్టు ★ బొల్లి

వగైరా మేహపుచ్చులు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీచికిత్స, క్యాటలాగు ఉచితం.

జి. వి. రెడ్డి అండ్ కో,, "భాస్కరాశ్రమము", గోపాలపురం, తూర్పు గోదావరిజిల్లా.

ఈ మనవాళ్ల చచ్చినింగ్లీషు కాదు. అసలు నేను మాటాడినట్టుగా, యూనివర్సిటీ యింగ్లీషు ప్రొఫెసర్లు కూడా మాటాడలేరు. అదలా ఉణ్ణీయండి. ఇక మెడిసన్, అంటే మందులన్నమాట. దాల్లో నేను,అఖండుణ్ణి. దొర్లదగ్గర తరిఫీదు చూడండీ. కాంపౌండరుగా Retire అవుతూ, డాక్టరు గిరీకి పెర్మిషన్ పొందేను. చూడండీ నిమషంలో, మీఅల్లుణ్ణి పడుచువాణ్ణేనా చేసేస్తాం. లేదా టూకీపని, మీ అమ్మాయిని ముసిల్దాని గా నేనా చేసేస్తాం. నాకుమాత్రం తెలియదండీ ఈడూ జోడూ అని.

సుబ్బ :- ఏడిసినట్టే ఉంది నీ మందుల ప్రభావం. ఇప్పట్లో మా ప్రద్యోతమే ఉంటే ..

* * *

(ప్రద్యోతం ప్రవేశం. సూటూ కళ్లకి సులోచనాలు)

సుబ్బ :- అడుగో నాయన మాటలోనే వచ్చేడు. నూరేళ్లాయుష్షు. (కళ్ళనీళ్లతో) గంటసేపైంది పిల్ల తెలివి తప్పి...

ప్రద్యో :- ఉండండి; మీరేం భయపడకండి. (చేత్తో చన్నీళ్లు మొగంమీద కొట్టి, ముక్కుకేదో వాసన చూపెడతాడు. ఆమె కొంచెం కళ్లు తెఱిచి. ప్రద్యోతాన్ని చూసి, సిగ్గుపడి, లేవబోయి నీరసంచేత మళ్లీ పడిపోతుంది.)

సుబ్బ : అమ్మయ్యో !

ప్రద్యో : మీరు కేకలెయ్యకండి. (వెంకన్నవైపు చూసి) మీరు కొంచెం వేడికాఫీ పట్రండి.

(డాక్టరు మెల్లి మెల్లిగా జారిపోబోవును.)

ప్రద్యో : కొంచెం పస్తాయించండి డాక్టరు కాంపౌండరు గిరీగారు. ఒకమారు, ఆ రావణాసురుడు రాసిన Aqua medica, పుస్తకం నాకు చూపిస్తారూ ? (కాఫీ తెచ్చి పెట్టగా శాంతమ్మ లేచి కూర్చుంటుంది)

ప్రద్యో : (డాక్టరుతో)ఏమయ్యా నీకేమతుందా లేదా, ముందు పేషంటుకి మందిస్తావా ? నీ బడాయిలేనా ? ఆమెకి, Weakness చేత హార్టు స్టాపవుతే.

డాక్టరు : (గుటకలు వేస్తూ) కొంచెం పనుంది. ఇప్పుడే ఒస్తా (గుమ్మం దాకా మెల్లిగా నడిచి తరువాత ఒక్కటే పరుగు)

సుబ్బ : అమ్మా ! శాంతా ! మన ప్రద్యోతనే, పలకరించు.

శాంత : (సిగ్గుతో) మీ రెప్పుడొచ్చారండీ !

ప్రద్యో : ఇదేమిటి నన్ను 'మీ' రు' అంటున్నావు. నేనేం కొత్తవాణ్ణా;మన్నన మనిషినా ?

సుబ్బ : ఏదో నాయనా పెద్దవాడివయావు. పెద్ద పరీక్షలు పేసయావు. ఇప్పుడూ మన్నించకుండా పూర్వంలాగే పిలుస్తే ఎలాగు. చిన్నప్పుడు మీ రిద్దరూ ఆడుకుంటూ ఉంటే ఎంతో ముచ్చటగా ఉండేది. నేనూ మీ అమ్మా వియ్యమందుదామనుకున్నాం కూడా.

శాంత : ఏమిటమ్మా నీ మాటలు. (అంటూ లోపలికి పోతుంది)

ప్రద్యో : ఇప్పుడుమాత్రం వియ్యమొందడాని కభ్యంతరమేముంది.

సుబ్బ . మాకంతపాటి అదృష్టమా ?

ప్రద్యో : ఆమాటే నేనూ అంటా. లోపలికి పదండి. అన్ని సంగతులు మాటాడుదాం. (తెర)

## 3 రంగం

స్థలం అవధాన్లుగారి యింటిచావిడీ. ఉదయం 8 గంటల వేళ. అవధాన్లు ఒక వాలు కుర్చీలో కూర్చుంటాడు. ఎదురగుండా ఒక కుర్చీలో రత్నాలు.

రత్నా : అవుధాన్లుబావగారూ ! మీ నోటంట మరోమాట రానీవాలి. మనలాంటి

(42-వ పేజీ చూడండి)

అది మంచిది
అది హాయినిచ్చును
అది పూతినాశిని
అది క్రిమి నిర్మూలిని
అది విషసంబంధమైనది కాదు
అది మచ్చలుపడనియ్యదు
అది తినివెయ్యదు
అది
ఇటియాల్




I·T·L
తయారించువారు :
ది మైసూర్ ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబొరేటరీ లిమిటెడ్.
మల్లేశ్వరం, బెంగుళూరు.
విక్రయ ప్రతినిధులు: బెస్ట్ & కంపెనీ, లిమిటెడ్,
పోస్ట్ బాక్స నెం. 68, మదరాసు.

# పెళ్ళిమార్కెట్టు

(23-వ పేజీ తరువాయి)

వాళ్ళకి కేవలం డబ్బే ప్రధానం గాదు. కుల స్థాన, పౌరుషాలు కూడా కొంచెం చూడాలి.

అవ: వెఱ్ఱివాడివి! కులం, స్థానం, పౌరుషం- గూడు పెద్దమాటలు, అర్థంలేని మాటలు. ఈమూడు మాటలూ ఎందులో ఇమిడున్నాయో తెలుసా. ఒకటేమాట ద్వ్యక్షరి. ధనం, డబ్బు; పైసా. అది లేని వాడికి కులమూ లేదు, స్థానమూ లేదు, పౌరుషమూ లేదు.

"అర్థవంతుండు దా నెట్టు లనిన జెల్లు
అర్థహీనుండు దా నెట్టు లనిన చెల్లు
భాగ్యవంతుడె జగదేక పండితుండు
భాగ్యవంతుండె భువనైక పావనుండు."

ఇదీ లోకమర్యాద. ఈ మర్యాద ననుసరించి మనం ప్రవర్తించాలి ఇహ చెప్పు చూతాం నువ్వు చెప్పగలిగిందేదో.

రత్నా: మీరు పెద్దలు; వయోజ్ఞాన వృద్ధులు. మీకు చెప్పగలవాణ్ణా! అయినా అవతలవాళ్ళ పరిస్థితుల్ని బట్టి...

అవ: అబ్బ; ఒకరి పరిస్థితుల్నాలోచించడానికిది కాలమటోయ్. ఎవడి నెత్తి బరువు వాడే దించుకోవాలి.

రత్నాలు: మీ రలా గనడం ధర్మం కాదు. సర్వసమత్వం, అహింస, మొదలైన ఉత్తమధర్మాల్ని బోధించే మీరు...

అవధా: ఓయి వెఱ్ఱివాడా బోధించేవాడు ఆచరిస్తాటోయ్. దానికి దీనికి చాలా దూరం. ఒకరిసొమ్ము కాసించకూడదని బోధించేవాడెవడు? అందరి సొమ్మూ గుంజి గుంజి తనింట్లో పోసుకున్నవాడే.

రత్నా: అవుతే మనిషి చెప్పేదానికి చేసేదానికి సంబంధం ఉండక్కర్లేదన్న మాట.

అవధా: స్వవిషయంలో అంతే.

రత్నా: అందరూ అలాగే ఆలోచిస్తే, కోమటి, పాలు కథలా తేలుతుందేమో.

అవధా: జనసామాన్యంలో పాపభీతి, ధర్మచింత, అంటూ ఏకుస్తున్నాయిగా, అవున్నంతకాలం మన చలామణీకి లోపం ఉండదు.

రత్నాలు: ఈ రహస్యం జనసామాన్యం గ్రహిస్తే.

అవధా: ఓయి వెఱ్ఱినాగమ్మ! "తథా సర్వే షామపి" అప్పుడందరితోపాటు మనమూను. కీలకమేమిటంటే - నువ్వేమిటనుకుంటున్నావన్నది కాదు ప్రశ్న; నువ్వేమంటున్నావన్నది ప్రశ్న. నువ్వేలాగున్నావన్నది కాదు ప్రశ్న; నువ్వెలా కనపడుతున్నావన్నది ప్రశ్న. గుడ్డిలో కానికి 'దివ్వె చూపెట్టి ఏం ప్రయోజనం? చవురు దండుగ.

రత్నాలు: మీ రనుభవశాలురు. మీతో నేను వాదించగలనా?

అవధా: అబ్బే నువు వాదించలేక కాదు. అవుతే యిప్పుడు నా చెయ్యి మీదు నీ చెయ్యి కింద. అందుకే ఈ నంగనాచి గడుసు రాకట్లు.

రత్నా: అదికాదులెండి; కాని మీ రన్నమాటమాత్రం వాస్తవం. ఆడపెళ్లి పెద్ద, మగపెళ్ళివారి బంట్రోతుకన్నా లోకువ.

అవధా: ఆ! మూడుముళ్లూ పడేవరకే లెండి మగపెళ్ళివారి హయాం. తరవాత వీరు వారవుతారు, వారు వీరవుతారు.

రత్నా: తరవాత ఎవరేలాగయినా ఇప్పటికిమాత్రం మీ మాటే వాస్తవం. కాబట్టి నా ప్రార్థన మన్నించి మరోమాట.

అవ: అబ్బే నే నిన్నిమాటలవాణ్ణి కాదు. అయినా ఏదో అంటావు గాని నీకు మాత్రం తెలియవూ ధరవరులు. అన్నికి పద్దా పెరిగిపోయాయి.

రత్నా: అవున్లెండి. అందుకే ఆ మొన్నన్న అయిదు వేలకి వ్యవహారం ఫైసల్ చెయ్యమని నా ప్రార్థన.

అవధా: అది మొన్నటిరేటు; ఇప్పుడు మార్కెట్టులో సరుకు గిరాకీ; Demand చూస్తే జాస్తీగా ఉంది. నిన్ననే ఒకాయన ఎనిమిదివేలిస్తానంటే మా అబ్బాయి మొగమెత్తలేదు. పదివే లిస్తేనేగాని పిల్లని పెళ్లాడనని వాడు భీష్మించుకు కూర్చున్నాడు. ఇందులో నిజానికి నా ప్రసక్తే లేదు.

రత్నా: పోనీయండి. మీ అబ్బాయి నొకమారు పిల్లని చూడ్డానికి పంపిస్తారా?

అవధా: అందు కభ్యంతర మేముంది. ఇప్పటికి చూడవలసినవాళ్లు పదిమందయారు. ఓ టూర్రు వేసుకుంటేసరి అందరినీ చూడ్డం అయిపోతుంది.

రత్నా: ఇదేమి (Exhibition) ఎగ్జిబిషనా మహాశయా.

అవధా: కాదు సంత. పసువుల సంత.

రత్నా: మీకూ ఆడపిల్ల లున్నారు. మీ రలా అనడం భావ్యం కాదు.

అవధా: ఉన్నారు కాబట్టే భావ్యం. ఈ పాట్లు నేను పడ్డాను కాబట్టే భావ్యం. నా యిద్దరాడపిల్లలకీ పెళ్ళిళ్ళయిపోయాయిలే.

రత్నా: అనుభవజ్ఞులు; కష్టసుఖాలు తెలిసిన మీరు, మళ్ళీ.

అవధా: ఆ త్రోవనే వెళ్లడం భావ్యం కాదంటావు. ఏం. కాని నాయనా అప్పుడు నువ్వుకూడా ఉన్నావు కదా. నాకు చెప్పిన శ్రీరంగనీతులు వారికి చెప్పలేకపోయావు?

రత్నా: వారికీ చెప్పేను మహాత్మా! వాళ్లూ మీ మాటలేతూ. చ. తప్పకుండా అన్నారు.

అవధా: అన్నారా! అందుకే నే చెప్పే ఒక్క పరమసత్యం విను. సంఘపరిస్థితులు మారితేనే గాని వ్యక్తిగతంగా మనిషి మారలేడు.

రత్నాలు: వ్యక్తి మారితేనేగాని సంఘ పరిస్థితులు బాగుచేసినంత మాత్రాన లాభం లేదంటారు కొందరు.

అవధా: సుత్తి ముందా కారు ముందా అన్న వాగ్వాదంతో లాభం లేదు. వ్యక్తిగతంగా మార్పురావాలంటే నూరేళ్లు పడుతుంది. ఈ లోపల నువ్వూ, నేనూ కూడా స్వర్గాని కెగుమతవుతాం.

రత్నా: స్వర్గానికో నరకానికో

అవధా: పాపభీతి గలవాళ్లకే నరకాలు సృష్టించబడ్డాయిలే, నీకూ, నాకూ స్వర్గమే.

రత్నా. నన్ను పాపభీతి లేనివాడనే అంటారా?

అవధా: అంటానా, అని గూస్తానా. రూపాయికి మూడడ్డల ధాన్యం అమ్ముకుంటూ డబ్బు చేసుకుంటున్న నిన్నుకాక

---

నేపు యుద్ధం చెయ్యకూడదు. దబ్బున మూర్ఛపో.

శంకరం యీమాట వినగానే వెనక ఏమున్నదో చూసుకోకుండా పడిపోయాడు. అక్కడ పశువుల రొచ్చు వుంది. దాంట్లో పడి బట్టలన్నీ పాడుచేసుకున్నాడు.

ఇంతలో నారాయణ వాళ్ల అక్కయ్య డబ్బాలమోత విని అక్కడికి వచ్చింది. వీళ్లు చేసిన నాటకంహడావిడిని చూసి ఆమె విరగబడి నవ్వటం మొదలెట్టింది. ఆమెను చూడగానే వేషాలైనా తీసెయ్యకుండా ఎక్కడివాళ్లక్కడ ఉడాయించారు.

పోనీ, రంభ, పేగులెండిపోయిన పేద పాణ్ణి వర్ణిస్తుందా!

రత్నాలు : రంభసిగ తరిగిరి. ఆ దేవణ్ణి వరిస్తే నాకేం గాని, బావగారూ! ఎలాగో మీరీ సంబంధం అంగీకరించాలి. మీ మాటకి ఎదురాడేవాళ్లు మీ యింట్లో ఎవరూ లేరు.

* * *

అవధా : రత్నాలూ మీ లీడరుసంగతి నాకు తెలియందికాదు. కొడుకుపెళ్లంటే చింకితట్ట పట్టుకు కూర్చుంటాడూ ? కూతురు పెళ్లనే సరికే ఒచ్చిందా కటికి దర్రిదం ?

రత్నాలు : ఆయనకి మీకున్న సంస్కారం లేదండీ.

అవధా : సంస్కారంలేదనకు ; సంకోచం లేదనూ ; సందేహం లేదనూ. సరే అతనికొడుక్కి ఆయనెంత కట్నం పుచ్చుకుంటాడో అంతే నేనూ పుచ్చుకుంటాను సరా.

(తెరలో)

నాన్నా ! కట్నాలు పుచ్చుకోండి మానుకోండి. మా ఆడపడుచు కట్నాలు మాత్రం మాకిచ్చి తీరాలి. నూటపదహార్లకి తక్కువైతే ఒప్పుకోం.

అవధా. చూసేవా మా పెద్దపిల్ల ఆలూ లేగు చూలూ లేగు అప్పుడే ఆడపడుచు కట్నం కావాలట.

(తెరలో)

ఏమండోయ్, అబ్బాయికి వెండి చెంబులు, పట్టుపంచలు, వంశీకంచం, ఉంగరం, రిస్టువాచీ, సైకిలు, అదనంగా ఇవ్వాలి మరిచిపోకండి.

అవధా : మాఆవిడ, కోరవలసినవన్నీ కోరిందో ఇంకా ఏవేనా మరిచిపోయిందో కనుక్కోవాలి.

(శర్మప్రవేశం. ఇరవైయేళ్లకు మించి ఉండవు. చామనచాయ ; నవనాగరికత బలిసిఉన్న వేషం—)

అవధా : అదుగో మా అబ్బాయి సరిగ్గా వేళకొచ్చేడు.

శర్మ : (రత్నాల్ని చూడకుండానే) నాన్నగారూ ! ఈవాళ ఓ గొప్ప పామిస్టొచ్చి కృష్ణాకాలేజి స్టూడెంట్సు చేతులన్నీ చూసేడు.

అవధా : నీ చెయ్యి చూసేడా ?

శర్మ : (సగర్వంగా) ఓ.

అవధా : ఏం చెప్పేడు. మీ ఫాదరు ఈ ఏడాదిలోగా పరమపదిస్తాడని చెప్పేడా.

శర్మ : అదేమిటి నాన్నగారూ ఎప్పుడూ Sentimental గానే మాటాడుతారు. చాల బాగా చెప్పేడు.

అవధా : ఏమిటో బాగు.

శర్మ : నా Wife పెద్ద డారితోను. Lands తోను ఒస్తుందన్నాడు నాన్నగారూ !

అవధా : (గంభీరంగా) ఏపాటి Figure చెప్పాడా.

శర్మ : పది పదిహేను వేలుంటుందన్నాడు.

అవధా : ఇంతేనా.

శర్మ : మరి Lands కూడా చెప్పేడుగా.

అవధా : ఇంకా ఏం చెప్పేడు.

శర్మ : (సగర్వంగా) నాకు ఫారిన్ టూరుందటండీ.

అవధా : ఓహో. బాగానే ఉంది ఇంకేం. ఆ కట్నంతో అమెరికా వెళ్ళిరావచ్చు. (రత్నాలవైపు తిరిగి) చూసేవా రత్నాలూ, మన చదువులు, సంస్కారాలు ఇలాగున్నాయి.

శర్మ : (రత్నాలవైపు చూసి కొంచెం తెల్లబోయి) (Good morning sir) మీరెప్పుడొచ్చారు.

రత్నాలు :- ఇప్పుడే అంతా ఓగంటయింది.

అవధా :- రత్నాలు నీకో సంబంధం తెచ్చేడు. మాణిక్యంలాంటి పిల్ల. చదువుకుంది. సంగీతసరస్వతి బాగుందా.

శర్మ : అన్నీ బాగున్నాయి. కాని పిల్లని చూస్తేగాని నా మాటివ్వలేను.

అవధా : కాని ఒక్కమాట. ఆయన కట్నం ఏవీ ఇచ్చుకోలేడు. ఏదో తగదు మాత్రం—

శర్మ : (మొగంముడిచి) ఏదో నాన్నగారూ ! అమ్మ కట్నం పదివేలకి తక్కువైతే ఒప్పుకోదనుకుంటా.

అవధా. నువ్వా, మీ అమ్మా పెళ్ళాడేది. నీమాట చెప్పు.

శర్మ : (మెల్లగా) అమ్మ మాటేనా మాట.

రత్నాలు : శర్మా ! చదువుకున్నవాడివి. నువ్వూ కట్నం అంటే ఎలాగ ?

శర్మ : చదువుకున్నవాణ్ణి కాబట్టి కట్నమండీ.

అవధా : మంచి సంబంధం నాయనా !

శర్మ : ఆఁ, దీనితాత సంబంధం మరొకటొస్తుంది. (అని చెర్రున లేచి వెళతాడు).

అవధా : రత్నాలూ ! నీ సందేహం తీరిందా ? కట్నం నిజంగా కోరేది తండ్రో, కొడుకో బోధపడ్డదా ?

రత్నాలు : తెలిసింది. ఇంక సెలవు.

(తెర)

## పట్నవాసం

(15-వ పేజీ తరవాయి)

నున్న చువ్వ నోటితో పట్టుకో, నేను కొంచెం వెనక్కిపోయి నీకు దారియిస్తా!" అని మామ హెచ్చరించాడు.

అతికష్టంమీద బాలుడు బయటపడ్డాడు.

మరో క్షణం మిగిలినవాళ్ళంతా బాలుడి చుట్టూ చేరి వాణ్ణి పొగడసాగారు. "ఎంత ధైర్యం, గలవాడివిరా!... ఇంకోళ్ళయితే బయటికి రాలేకపోదురు."

బాలుడు గప్పాలు కొట్టాడు.

"ఇంకాస్సేపుందామనుకున్నా, మామ వచ్చి అంతా పాడుచేశాడు. మీరంతా రారేమో, హాయిగా అందులోనే పడుకుని నిద్దరపోదామనుకున్నా. అందులోనుంచి చూస్తుంటే మీరంతా జైల్లో ఉన్నట్టు కనపడ్డారు నాకు!"

వాడి ప్రతిమాటకూ మిగిలినవాళ్ళంతా ఒకటే ఆనందించటం. వాళ్ళనూ, వాళ్ళ మాటలనూ చూస్తున్నకొద్దీ మామ కేదో చెప్పరాని వికారం విరక్తి నీరసం కలగసాగాయి. ఆయన ఎటో తెలియకుండా అక్కణ్ణుంచి బయలుదేరాడు...

బోనులోపడిన ఎలుక తప్పించుకుపోవటం అందరూ అనుకున్నంత అపూర్వం కాదు. కాని ఆ యింటివాళ్లు మర్నాడు అటకమీదినుంచి బోను తీసి అందులో ఎలుక లేకుండానే గొట్టముక్క మాయమయినందుకు ఎన్నోసార్లు ఎంతోమందికి విడ్డూరంగా చెప్పుకున్నారు.

"తస్సదియ్యా! ఈ పట్నంఎలుకలు ఎన్ని విద్యలు నేర్చాయో! వీటిక్కూడా పట్నంనీళ్లు వంటబట్టాయన్నమాట!" అని వాళ్లు విసుగు లేకుండా ఆశ్చర్యపడ్డారు...

జైతుమామ తన ఇల్లు చేరుకునేటప్పటికి బాగా అంత పొద్దెక్కింది.

"నిన్నల్లా అవుపించకనే పోతివి. ఎక్కడికెళ్లావు మామా?" అని చాలామంది పలకరించారు

"పట్నం వెళ్ళా!" అని వాళ్లందరికీ మామ సమాధానం చెప్పాడు.

"ఎట్లాఉంది పట్నం జీవితం?"

"ఆఁ, మనవాళ్లు ఆత్మహత్య చేసుకునేటందుకు రకరకాల విద్యలు నేరుస్తున్నారు." అన్నాడు మామ.

ఇంతకంటె ఆయన ఎవరికీ పట్నం గురించి ఏమీ చెప్పలేదు.

[అయిపోయింది.